

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

15 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


ఆలయ పనులు వేగవంతంగా

## పూర్తి చేయండి

సోమేశ్వర దేవస్థానం సందర్శించిన మంత్రి ఆనం



వివరాలు 2లో

## పదవులను బాధ్యతగా భావించాలి

- నామినేటెడ్ పదవులు పొందినవారికి మంత్రి సూచన
- మంత్రి నారాయణకు ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు
- మీ సహకారంతోనే పదవి, థాంక్యూ మంత్రి

ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఇటీవల నెల్లూరులో నామినేటెడ్ పదవులు పొందిన వారికి రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవులు దక్కించుకున్న కొందరు మంత్రిని కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని వారికి మంత్రి సూచించారు. పోరాటం, కష్టం, త్యాగం, పని తీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని వెల్లడించారు. సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకుడికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో పదవులు దక్కించుకున్న కప్పిర శ్రీనివాసులు,

మిగతా 2

## అవినీతి సామ్రాట్ సోమిరెడ్డి

వైసీపీ నాయకులు విమర్శ



2లో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ఆవుల తులసీరామ్ యాదవ్, అంజాద్ బాషా తదితరులు

## ఎస్పీ గారూ..
## నెల్లూరు రౌడీలను గమనించండి !



నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :


మేడం.. మీకు శతకోటి నమస్కారాలతో నెల్లూరీయులుగా మీకు మా విన్నపాన్ని తెలియజేస్తున్నాము. సహజంగా నెల్లూరు జిల్లా చాలా ప్రశాంత వాతావరణం కలిగింది. రాష్ట్రంలో ప్రశాంత జిల్లా ఏదైనా ఉదంటే.. అది ఒక్క నెల్లూరు జిల్లా అని రాష్ట్రం ప్రభుత్వం దృష్టిలో కానీ, రాష్ట్ర ప్రజల దృష్టిలో పేరుగాంచింది. అటువంటి నెల్లూరు జిల్లాకు ఇటీవల కాలంలో రౌడీ ముద్ర, రక్తపు మరక అంటుకుంది. దీనికి కారణం -మిగతా 2లో


తెలుగోళ్ల ఆశా కిరణం

## మంత్రి లోకేష్

- నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి
- నేపాల్ నుంచి తెలుగువారిని తీసుకురావడంలో మంత్రి లోకేష్ విశేష కృషి
- మంత్రి లోకేష్ చొరవ వల్లే సురక్షితంగా నేపాల్ నుంచి నెల్లూరు చేరుకున్న బాధితులు
- మంత్రి లోకేష్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వల్లే సేఫ్‌గా వచ్చామన్న బాధితులు..

2లో




# అవినీతి సామ్రాట్ సోమిరెడ్డి : వైసీపీ నాయకులు విమర్శ

నెల్లూరు, మేజర్‌న్యూస్ : అవినీతి సామ్రాట్ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని వైసీపీ నాయకులు విమర్శించారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పొదలకూరు తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సర్వేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ ఆవుల తులసిరామ్ యాదవ్ మాట్లాడుతూ.. నాలుగు సార్లు ఓడిపోయి, గాలిలో గెలిచిన వ్యక్తి సోమిరెడ్డి అన్నారు.మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డికి వెంకటాచలం మండలంలో గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు చూపించాలని సవాల్ విసిరారు. అనుమతులు చూపించ లేక, సవాలు స్వీకరించే సత్తా లేక, సోమిరెడ్డి మా నాయకుడిపై లేనిపోని మాటలు మాట్లాడుతూ, తన చెంచాల చేత మాట్లాడించడం సరైన పద్ధతి కాదన్నారు. గ్రావెల్ తవ్వకాల అనుమతులు చూపించడానికి సోమిరెడ్డికి ఎందుకు భయం అన్నారు. రాజకీయ కక్షతో కాకాణిపై సోమిరెడ్డి అక్రమ కేసులు పెట్టించాడన్నారు. మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన ఏ ఒక్క కేసు నిలబడదని, న్యాయం ఖచ్చితంగా గెలుస్తుందని, ఈ విషయం టీడీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. రాముడు కూడా అరణ్యవాసం చేశారు, ఆయన ను అందరూ దేవుడిగా భవిస్తారన్న విషయం సోమిరెడ్డి, సోమిరెడ్డి చెంచాలు గుర్తుంచుకోవాలన్నారు. గోవర్ధన్ రెడ్డి ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఆయనపై అక్రమ కేసులు పెడితే, ప్రజల సమస్యల కోసం జైలుకు వెళ్ళి, అరణ్య వాసం చేసిన మా దేవుడన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లిలో అవినీతిపై అడిగిన సిబిఐ ఎంక్వైరీకి అధికారంలో ఉన్న సోమిరెడ్డి ఎందుకు భయపడుతున్నాడన్నారు. సిబిఐ ఎంక్వయిరీ వేస్తే ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేలుతుందన్నారు. సోమిరెడ్డి తన చెంచాల చేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అనుచితంగా మాట్లాడిస్తున్నాడని, సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ గ్రామంలోకి వెళ్లినా గోవర్ధన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి కంటికి కట్టినట్లు కనిపిస్తుందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గాలి మాటలు మాట్లాడుతున్న సోమిరెడ్డి సోమిరెడ్డి చెంచాలు తమ మనస్సాక్షిని




ఒకసారి ప్రశ్నించుకోవాలన్నారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు చేస్తున్న అవినీతిని చూసిన సర్వేపల్లి ప్రజలు 2029 ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రతి ఒక్కరిపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి సోమిరెడ్డి అనుచరులు చేస్తున్న అక్రమాలను చూసి ప్రజలు విస్తుపోతున్నారన్నారు. సొంత తెలుగుదేశం పార్టీ నాయకుల నుండి భాగాలు అడుక్కుంటున్న వ్యక్తి సోమిరెడ్డి అన్నారు. అధికారం ఉందన్న ఒక్క కారణంతో సోమిరెడ్డిని భరిస్తున్నామని సొంత టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలే గుసగుసలాడుతున్నారని విమర్శించారు. సోమిరెడ్డి.. గోవర్ధన్ రెడ్డి విసిరిన సవాలును స్వీకరించి గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి అనుమతులు చూపించాలన్నారు. సోమిరెడ్డి సమయం తేదీ ఖరారు చేస్తే, మా నాయకుడితో పాటు మేము కూడా గ్రావెల్ ఎత్తిన ప్రదేశాలను పరిశీలిస్తామన్నారు. అలా కాదని పోలీసులను అడ్డుపెట్టుకొని మమ్మల్ని ఆపేందుకు ప్రయత్నిస్తే.. మీ తాటాకు చప్పుళ్లకు భయపడే వారు వైసీపీలో ఎవరూ లేరన్నారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తెలుగుదేశం నాయకులు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. 2029 ఎన్నికల్లో గోవర్ధన్ రెడ్డికి సర్వేపల్లి ప్రజలే సైనికులుగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించుకుంటారని ఈ సందర్భం గా తెలియజేశారు.

మైనారిటీ నాయకుడు అంజాద్ బాషా మాట్లాడుతూ.. పొదలకూరులోని సోమిరెడ్డి చెంచాలకు మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత, స్థాయి లేదన్నారు. అవినీతి సామ్రాట్, దోపిడీలో నెం.1 శాసనసభ్యుడు సోమిరెడ్డిపై మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరితే, స్వీకరించలేక చెంచాల చేత ఎందుకు మెరిగిస్తున్నాడన్నారు. సోమిరెడ్డికి లేని చురుకు చెంచాలకు ఎందుకు అన్నారు. జిల్లా రాజకీయాలలో అరుదైన వ్యక్తి మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ శాసనసభ్యుడు చేయని విధంగా, అభివృద్ధి చేసి చూపించిన వ్యక్తి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాజకీయ కక్షతో గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన ఏ ఒక్క కేసునైనా నిరూపించగలరా ! అని సోమిరెడ్డి చెంచాలకు సవాలు విసురుతున్నానన్నారు. సోమిరెడ్డి కక్షతో పెట్టిన అక్రమ కేసుల వలనే కాకాణి జైలుకు వెళ్లారన్నారు. గోవర్ధన్ రెడ్డి శిక్ష పడి జైలుకు వెళ్లలేదన్న విషయం సోమిరెడ్డి చెంచాలు గుర్తుంచుకోవాలన్నారు. రేపటి రోజు ఒకటి ఉంటుందని టిడిపి నాయకులు గుర్తుంచుకోవాలని, నేడు అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం మీరు పొందవచ్చన్నారు. గోవర్ధన్ రెడ్డి ఏ అభివృద్ధి చేయలేదని అబద్ధాలు మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు తమ మాటకు కట్టుబడి నిలబడతారా.. అని ప్రశ్నించారు. పొదలకూరులో మీరు సభలు పెట్టే రోడ్డు కూడా వేయించింది గోవర్ధన్ రెడ్డి అని గుర్తుపెట్టుకోవాలన్నారు. గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి సర్వేపల్లిలో చూసి అందరూ ఆశ్చర్యపోయారన్నారు. పూటకోమాట మాట్లాడే సోమిరెడ్డి చెంచాల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. సోమిరెడ్డి గానీ, తన క్యాడర్ గానీ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలను ఆదుకోవడానికి నియోజకవర్గంలో ఎక్కడ కనిపించలేదన్నారు. ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడకుండా చూసుకున్న ప్రజా నాయకుడు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో గోవర్ధన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి, మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించి, సమాధానం చెప్పి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జనార్ధన్, బిసి సెల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిరణ్, రాష్ట్ర బూత్ కమిటీల విభాగం సంయుక్త కార్యదర్శి నరేష్ నాయుడు, మనుబోలు మండల వైసిపి యువ నాయకులు ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీగారూ.. నెల్లూరు రౌడీలను గమనించండి !

*(మొదటి పేజీ తరువాయి)*

ఫలానా వాళ్లని చెప్పేదానికంటే.. వ్యవస్థలో లోపం కారణంగా రౌడీలు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నారు. ముఖ్యంగా నెల్లూరు పోలీసుల శాఖ అంటే ప్రశాంత జిల్లా అయినప్పటికీ జిల్లా ఎస్పీలు సింహగర్జన చేసిన చరిత్ర నెల్లూరుకు ఉంది. నెల్లూరు జిల్లాలో ఎస్పీలుగా పని చేసిన జస్పాల్‌సింగ్, శ్రీనివాసరెడ్డి, సెంథిల్ కుమార్, పీహెచ్‌డీ రామకృష్ణ లాంటి వ్యక్తులు పోలీసు శాఖలో మార్పులు తీసుకువచ్చి నేరస్తులను హడలెత్తించారు. అలాంటి చరిత్ర కలిగిన నెల్లూరు జిల్లాలో ఇటీవల కాలంలో వరుస హత్యలు, రౌడీల వీర విహారం, గంజాయి మాఫియా, డ్రగ్స్ మాఫియా, ఇసుక మాఫియా, రౌడీల మాఫియాతో నెల్లూరుకు ఉన్న ప్రశాంతమైన చరిత్రకు.. రక్తపు మరక అంటుకుంది. 18 ఏళ్ల వయస్సు నుండి 20 ఏళ్ల వయస్సున్న యువకులు నేర చరిత్రులుగా మారి బ్లేడ్ బ్యాచ్ ముఠాగా ఏర్పడి హత్యలకు పూనుకోవడం.. నెల్లూరు నగర వాసులతోపాటు, జిల్లా వాసులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. నెల్లూరు జిల్లా రాజకీయంగా.. సాంస్కృతిక పరంగా.. రైతాంగ పరంగా.. సారా వ్యతిరేఖ ఉద్యమ పరంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ జిల్లాలో రౌడీలు స్వైరవిహారంతో నెల్లూరుకు ఎన్నడూ లేనివిధంగా రక్తపు మరక చోటుచేసుకోవడంతో ప్రజలను కలవరపెడుతుంది. మంచి పేరుగాంచిన మీరు.. జిల్లా ప్రజలుగా మేము స్వాగతిస్తున్నాము. మీరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్నారన్న వార్త జిల్లా ప్రజలుగా మాకు మనశ్శాంతిని కలిగించింది. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు వస్తాయన్న భావన, నమ్మకం కలిగింది. ఇకపై మీరు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎస్ఐలు, సీఐలు, కానిస్టేబుళ్లు అందురూ కూడా రాజకీయ చోటా నాయకుల ఇళ్ల ముందు దేబిరించకుండా, ఎమ్మెల్యేల కార్యాలయాల్లో తొత్తులుగా పని చేయకుండా పోలీసు శాఖలో ఎస్పీ పర్యవేక్షణలో పని చేసే విధంగా సమూళ మార్పులు తీసుకువస్తారన్న ఆశ జిల్లా ప్రజలుగా మాలో చిగురించింది. నేడు మీరు పదవీ బాధ్యతలు స్వీకరిస్తుండడం మాకెంతో శుభపరిమాణంగా భావిస్తున్నాము. కొద్ది రోజులల్లో నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మీరు మహిళా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం నెల్లూరు నేర చరితుల పాలిట దుర్గాదేవిగా మేము భావిస్తున్నాము. అందరికీ రక్షణ కల్పించి పోలీసు శాఖ యెక్క గౌరవాన్ని నిలబెడతారని ఆశిస్తున్నాము.

*ఇట్లు.. మీ నెల్లూరు జిల్లా ప్రజలు.*

## పదవులను బాధ్యతగా భావించాలి

*(మొదటి పేజీ తరువాయి)*



ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి నారాయణకు పూల బొకేలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి.. కృతజ్ఞతలు తెలిపారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని వారు మంత్రికి హామీ ఇచ్చారు. సిటీ డివిజన్ పార్టీ కార్యకర్తలతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించి.. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ కార్యకర్తలు అందుబాటులో ఉండాలని మంత్రి నారాయణ సమీక్షలో పేర్కొన్నారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని నూతనంగా నామినేటెడ్ పదవులు పొందిన పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ సివిల్ సివిల్ సప్లై డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత విజయ భాస్కర్ రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పనులు వేగవంతంగా పూర్తి చేయండి

### సోమేశ్వర దేవస్థానం సందర్శించిన మంత్రి ఆనం

అనంతసాగరం, మేజర్‌న్యూస్ : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం సోమశిలలో పర్యటించి శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి, సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి ఆనం ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ.. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పనులు నాణ్యతతో సాగాలని సూచించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసిన మంత్రి ఆనంరామనారాయణ రెడ్డికి ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగోళ్ల ఆశా కిరణం మంత్రి లోకేష్

### నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి




నెల్లూరు, మేజర్‌న్యూస్ : తెలుగోళ్ల ఆశా కిరణం మంత్రి లోకేష్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నేపాల్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ ఉన్న తెలుగువారిని సురక్షితంగా తీసుకువచ్చారని ఆయన కొనియాడారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటే వేగంగా స్పందించి.. ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. నెల్లూరు ఎన్టీఆర్ భవన్‌లో బాధితులతో కలిసి కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. నెల్లూరుకి చెందిన నవీన్, నితీష్‌తో పాటు ఎనిమిది మంది నేపాల్‌లో ఉండే ఆలయానికి వెళ్లారు. అక్కడ ఓ హోటల్‌లో ఉండగా.. అల్లర్లు మొదలయ్యాయి. వాళ్ళు ఉండే హోటల్‌కి నిప్పు పెట్టారు. దిక్కుతోచని స్థితిలో నవీన్ తనకి కాల్ చెయ్యగా.. పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వెంటనే లోకేష్ స్పందించారని తెలిపారు. రాష్ట్రానికి చెందిన వందల మందిని లోకేష్ ప్రత్యేక విమానాల ద్వారా తీసుకొచ్చారని తెలిపారు. సూపర్ హిట్ సభకు కూడా వెళ్లకుండా డే అండ్ నైట్ కష్టపడి అందరిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు అందరూ లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని వెల్లడించారు. టీడీపీ కోసం పోరాటాలు చేసి, కేసులు పెట్టించుకుని ఇబ్బంది పడ్డ నవీన్, అతని స్నేహితులను కాపాడిన మంత్రి లోకేష్‌కి రుణపడి ఉంటానని కోటంరెడ్డి అన్నారు. నవీన్ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్, కోటంరెడ్డి లేకపోతే తాము అక్కడే ప్రాణాలు కోల్పోయే వాళ్ళమని ఆవేదన వ్యక్తం చేశారు. లోకేష్ తమ నాయకుడిగా ఉన్నందుకు గర్విస్తున్నట్లు వెల్లడించారు.

# మర్రిపాడులో భవన నిర్మాణ కార్మికుల మహాసభ




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సుందరయ్య భవనంలో భవన నిర్మాణ కార్మికుల మండల మహాసభ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భత్తల రత్నయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులకు పని కల్పించాలని, ఇసుక ఉచితంగా అందజేయాలని కార్మికుడు పని చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోతే కార్మికుడికి ఎక్స్ గ్రేసియ 10లక్షలు ఇవ్వాలని కార్మిక శాఖలో ఉన్న డబ్బు కార్మికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కార్మికులకు ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దుచేసి ఏ ఒక్క పథకం కూడా ఆంద కుండా చేసిందని అన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కార్మికుల పక్షాన నిమ్మకు నీరురెత్తినట్టు ఉన్నది. గతంలో ఉన్న సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ క్లెయిమ్స్ అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రతి కార్మికుని ఆదుకోవాలని ప్రతి గ్రామంలో వ్యవసాయ రైతులు కూలీ రైతులు అందరూ కార్మికులే వ్యవసాయం లేక అందరూ పొట్ట చేత పట్టుకొని వలసలు పోయే పరిస్థితి ఏర్పడింది భవన నిర్మాణ కార్మికులు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రహమతుల్లా పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బత్తల రత్నయ్య అధ్యక్షులుగా దేవుండ్ల వెంకటరమణయ్య కార్యదర్శిగా దండు జాన్సన్, ఉపాధ్యక్షుడు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కన్నె మరకల ప్రసాద్, కోశాధికారిగా కోలకానీ విజయకుమార్, కమిటీ సభ్యులుగా షేక్ నజీర్, బత్తల చిన్నతిరుపాలు, మన్నేపల్లి వెంకటేష్, డబ్బు కొట్టు రమణయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలోని సంగం రోడ్‌లోని కెసిఆర్ఎస్ కల్యాణ మండపంలో ఆదివారం అపూస్మా (ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి-రాపూరు యూనిట్ పరిధిలో అపూస్మా పరిధిలో పనిచేస్తున్న పలు ప్రైవేటు పాఠశాలల నుంచి ఎంపికైన 56 మంది ఉపాధ్యాయులను సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేశారు. అదేవిధంగా అపుస్మా పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో పని చేస్తూ 2025 డీఎస్సీలో ఉద్యోగం పొందిన 7 మంది ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు తులసి విష్ణు ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సమాజంలో విద్యా విస్తరణకు, నాణ్యమైన బోధనకు చేస్తున్న కృషి అపూర్వమని, వారిని గౌరవించడం ద్వారా మరింత ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం స్థానిక అమరావతి స్కూల్ కరస్పాండెంట్ కే.సురేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వమే సత్కరిస్తున్నదని, అలాగే ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను సైతం గౌరవించడం మనందరి కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పలు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జన విజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ట్రంకు రోడ్లో బిపిఎస్ పరిసర ప్రాంతాల వద్ద కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దోమలు నివారణ పరిసరాల పరిశుద్ధత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి పట్టణ వైద్యులు, పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు బెజవాడ రవికుమార్ హాజరయ్యారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నివారణ వాని మార్గాలు అను కరపత్రాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారు. అనంతరం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాబోవు కాలం వాన, శీతాకాలమని విష కీటకాలు జాతికి చెందిన దోమ కాటు వలన మలేరియా, డెంగు, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు ఇటువంటి వ్యాధులు ఈదోమ వలన పరిసరాలు పరిశుభ్రంగా లేకపోయినందు వల్ల ప్రజలకు వ్యాప్తి చెందుతాయని, ఈ దోమలను నివారించేందుకు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తమ పిల్లలను తమ కుటుంబాలను ఈ వ్యాధులు భారీ పడకుండా రక్షించుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమతెర, దోమలను చంపే బ్యాట్లు వాడాలని పూల కుండీల్లో నీటిని నిలవ లేకుండా ఎయిర్ కూలర్స్ వంటివి వారానికి ఒకసారి శుభ్రం చేసి ఆరబెట్టి డ్రైడే పాటించాలని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతిలో ఉందని ఇప్పటికే కురిసిన వర్షాల వలన చాలామంది ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి తదితర వ్యాధులతో వైద్యశాల చుట్టూ తిరుగుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారిటి సుబ్బరామ శర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, శ్రీకర్ల వెంకయ్య ఎస్కే కాద్రబాషా, సి.కల్లయ్య, కార్యదర్శి సి.శారద యూటీఎఫ్, మాజీ జిల్లా కార్యదర్శి పొన్నగంటి మాధవ, సీనియర్ నాయకులు బి.కృష్ణారెడ్డి, ఎం.మాలకొండ రెడ్డి, హజరత్ య్యా, పశువులేటి బాబురావు, ఉపాధ్యాయులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి రాఘవ నాయుడుబి వెంకటసుబ్బమ్మ మెమోరియల్ టోర్నమెంట్లు బహుమతులు ప్రధానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం పులివర్తి రాఘవ నాయుడుబి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థంగా మెమోరియల్ జిల్లా టెన్నిస్ డబల్ టోర్నమెంట్ క్రీడలను నిర్వహించారు. 50 సంవత్సరాలు పైన ఉన్న విభాగంలో విన్నర్స్ ప్రసాద్ రెడ్డి, వంశీ రన్నర్‌గా విజయం సాధించారు. నెల్లూరుకు చెందిన శివకుమార్ రెడ్డి, చక్రి 40 సంవత్సరాల విభాగంలో నెల్లూరుకు చెందిన నికేష్ నితిన్ ఇన్నర్స్ గాను రన్నర్స్‌గా శ్రీనివాసులు రెడ్డి రాంబాబు 40 సంవత్సరాల లోపు బాలురు విభాగంలో విన్నెర్స్‌గా మణికంఠ జగదీష్ రన్నర్‌గా లిఖిత్‌రెడ్డి, గిరీలు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పులివర్తి భాస్కర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ సస్పెన్షన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం, కృష్ణా పురంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పెత్తన స్వామి ఉదాంతం మరో సారి బయటపడింది. క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్, తాజాగా ఆరో తరగతి చదువుతున్న పరకాయల మహేశ్ బాబు అనే విద్యార్థిని విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచినందుకు ఉన్నతాధికారులు ఆదివారం సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రిన్సిపాల్‌ను లెక్కచేయడం లేదనే అపోహతో మహేశ్‌పై ప్రిన్సిపాల్ దౌర్జన్యానికి దిగారు. మహేశ్‌ను వాష్‌రూమ్‌లోకి తీసుకెళ్లి విపరీతంగా కొట్టారు. తలను గోడకేసి కొట్టడంతో మహేశ్‌కు తీవ్ర గాయమై రక్తం కారింది. అయినా కనికరించని ప్రిన్సిపాల్, మహేశ్‌ను వాష్‌రూమ్‌లో పెట్టి బయటనుంచి గడియపెట్టారు. బాధతో కేకలు వేస్తున్న మహేశ్‌ను గమనించిన తోటి ఉపాధ్యాయులు వెంటనే వాష్‌రూమ్ తలుపులు తెరిచి, రక్తస్రావమవుతున్న విద్యార్థిని కారులో మర్రిపాడు పీహెచ్‌సీకి తరలించారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో ఇలాంటి దారుణాలు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నిత్యవసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18శాతం, 12శాతం నుంచి 5శాతం, 0శాతం మేరా భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని బిజెపి శ్రేణులు అన్నారు. అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్కి కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మర్రిపాడు మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ మాలాద్రి, ఆత్మకూర్ అసెంబ్లీ ఇన్చార్జి కంది మల్లికార్జున్ రెడ్డి, బిజెపి మండల ఇంచార్జ్ అల్లంపాటి సాంబశివారెడ్డి, మండల అధ్యక్షుడు మురళి రెడ్డి, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ సడ్డా రమేష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డి మస్తాన్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు మాశిలామని చిరు సత్కారం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో ఉన్న మాశిలామణి చిన్నపిల్లల వైద్యశాలను ఆదివారం సందర్శించిన సందర్భంగా విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ వైద్యశాల వైద్యాధికారి కె.మాశిలామణి ఆయనకు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంపై చర్చించారు. నియోజకవర్గంలోనే అతిపెద్దదైన వింజమూరు ప్రభుత్వ వైద్యశాలకు అధునాతన పరికరాలను అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు వైరల్ జ్వరాలు ఇవన్నీ వస్తున్నందున అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆ దిశగా నేను ప్రయత్నం చేయగలరని తెలిపారు అలాగే చిన్న పిల్లలకు అవసరమైన ఎన్‌బిఐఎస్‌యు సౌకర్యాన్ని, ట్రామామాకేర్ సెంటర్ ఏర్పాటుకల్పించినట్లయితే ఎంతో మేలుగా ఉంటుందన్నారు ఎన్‌బిఐఎస్‌యు సౌకర్యం పురిటి బిడ్డలకు ఏదైనా అత్యవసర సేవ అవసరమైతే ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా ఉదయగిరి వింజమూరు వైద్యశాలలకు ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయించగలరని తెలిపారు. ఆ వాహనం ద్వారా అత్యవసర సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అనంతరం రోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వైరల్ జ్వరాలు వస్తుందన్న పరిసర శుభ్రతను పాటించాలని అలాగే వ్యక్తిగత శుభ్రతను కూడా పాటిస్తూ తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతమైన వింజమూరులో సుమారు 40 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా వైద్య సేవలు అందించి ప్రస్తుతం విశ్రాంతి సమయంలో కూడా పేదలను మర్చిపోకుండా వైద్య సేవలు అందిస్తూ ఉన్నమాశిలామణిని ఆయన అభినందించారు. ఈ వైద్యశాలలో చిన్నారులకు అవసరమైన సేవలు అందించే పరికరాలను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. అలాగే ప్రతి ఆదివారం ప్రత్యేకంగా కార్పొరేట్ వైద్యశాల నుండి వైద్యాధికారులను రప్పించి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప కార్యమని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఆదివారం నెల్లూరులోని కిమ్స్ వైద్యశాల నుండి గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ రాజారావును పిలిపించారు. గుండు వ్యాధి సంబంధిత రోగులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలను అందజేశారు. అదేవిధంగా భవిష్యత్తు జీవితంలో కూడా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి చేబ్రోలు వసంతరావు కోడూరు నాగిరెడ్డి కటకం ప్రసన్నకుమార్ మంచాల శ్రీనివాసులు నాయుడు సుదర్శన్‌రెడ్డి ఏగినేని నాగేశ్వరరావు కాకర్ల వెంకట్ మధురెడ్డి ఎల్లాల రమణారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

# వేమారెడ్డిని పరామర్శించిన వైసీపీ నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిలకూరు మండలం మోమిడి గ్రామంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మేరుగ మురళి, కిలివేటి సంజీవయ్య లతో కలిసి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వ అక్రమ కేసులో ఇటీవల జైలు నుంచి విడుదలైన వైఎస్ఆర్సిపి నేత వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి ఇంటికి ఆదివారం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ మాట్లాడుతూ కుమార్ స్వామి రెడ్డిపై కూటమి ప్రభుత్వ పెద్దలు పెట్టిన అక్రమ కేసు నిలవదని పార్టీ అండగా ఉంటుందని కుమారస్వామిరెడ్డికి వారు ధైర్యం చెప్పారు.కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను వైఎస్ఆర్సిపి చట్టబద్ధంగా ఎదుర్కొంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి వారిని జైలుకు పంపి నిర్బంధిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఇలా ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి నేతలు ఎవ్వరూ దొరికితే వారిని కక్షపూరితంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ కేసుల విషయంలో టిడిపి నేతలు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అక్రమ కేసులు బనయించిన వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలకు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలబడాలని సూచించారని తెలిపారు. అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలకు, పార్టీ అండగా ఉంటూ వారి పక్షాన చట్టపరంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారమనే ఒకే ఒక కారణంతో వైఎస్ఆర్సిపి నేతలను ఇష్టారాజ్యంగా అరెస్టులు చేస్తున్నారని కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్యపడవద్దని ఇవి చీకటి రోజులని భారతదేశ స్వాతంత్ర సంగ్రామ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితులే తలెత్తేయాన్నారు. కూటమి ప్రభుత్వ నేతలకు ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

## ఇడుపులపాయను సందర్శించిన పిచ్చిరెడ్డి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం ఇడుపులపాయను ఆదివారం అనంతసాగరం మండలం వైసీపీ మండల కన్వీనర్ బిజీ వేముల పిచ్చిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఇడుపులపాయి ఎస్టేట్లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ఇడుపులపాయ స్టేట్ చూడడం ఆనందంగా ఉందని పిచ్చిరెడ్డి పేర్కొన్నారు.



## భక్తులు బంగారం తాళి బొట్లు బహుకరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలో నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో ఆదివారం సుమారు 23వేల రూపాయల విలువ చేసే బంగారం తాళి బొట్లు స్వామివారి నిత్య కళ్యాణంకు భక్తులు సమర్పించినట్లు కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. చెన్నైలో నివాసముంటున్న స్వామివారి భక్తులు పోట్లూరి నరసింహులు బాలకృష్ణ, పూజిత దంపతులు స్వామివారి నిత్య కల్యాణ సేవ నిర్వహించుకుని, సుమారు 23వేల రూపాయల విలువ చేసే బంగారం తాళి బొట్లు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణంకు శ్రీ స్వామివారికి సమర్పించారు. వారికి స్వామివారి దర్శనం, అన్న ప్రసాదం, స్వామివారి శేషవస్త్రములు దేవస్థానం నుండి బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చక స్వామి మాధవగిరి కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవ పక్షోత్సవాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సేవ పక్షోత్సవాల పేరిట సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు విశ్వకర్మ జయంతి, నరేంద్ర మోడీ పుట్టినరోజు, దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి, గాంధీ జయంతిని పురస్కరించుకొని వేదాయపాలెం మండలం పరిధిలో చెయ్యవలసి సేవ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం వేదయపాలెం మండల అధ్యక్షులు లింగాల రామకృష్ణ అధ్యక్షతన, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ఇన్‌చార్జ్ యాకశిరి ఫణిరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మొగరాల సురేష్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సి పెంచలయ్య సేవా పక్షోత్సవాల కన్వీనర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పుందమల్లి మల్లికార్జున, కో కన్వీనర్ సైదాపురం సతీష్, జిల్లా బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ చిన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యుటీఎఫ్ రణభేరి ప్రచార యాత్రను

## విజయవంతం చేయాలి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు ప్రజలకు అందడానికి వారధులైన ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించిందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ రణభేరి పోస్టర్లు ఆవిష్కరిస్తూ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో నష్టపోయారన్నారు. ఈ ప్రభుత్వం సైతం ఏర్పడి 14నెలలు పూర్తయిన పిఆర్సి డీఏ ఐఆర్ తదితర సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అలాగే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 17వ తేదీన వింజమూరులో చేపట్టే రణభేరి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెంచలబాబు వెంకటేశ్వర్‌రెడ్డి వీరాంజనేయులు పరమేశ్వర రావు మాల్యాద్రి మీరావలి నాగేశ్వరరావు సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గారూ..

# మీరైనా ఈ ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఉదయగిరి రోడ్లో బొట్లగుంట్ల దగ్గర పట్టా లేని ఎస్సీ కార్పొరేషన్‌లో పేదలకు ఇచ్చిన ఈ భూముల్లో అధికార పార్టీకి చెందిన ఒక కీలక నాయకుని అండదండలతో బహుళ అంతస్తులు నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ బహుళ అంతస్తులు నిర్మాణాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని అక్కడి ప్రజానీకం తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. ఈ స్థలం అసలు ప్లాను ఇచ్చేందుకు కూడా అర్హత లేదని అధికారులు ఒక ప్రక్క తమ వాదనను వినిపిస్తున్నప్పటికీ కూడా రాజకీయ నాయకుల అండదండలతో ఈ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని అసలు ఇది ప్రభుత్వ భూమి.. లేక ప్రైవేటు వ్యక్తుల కొనుగోలు చేసిన భూమి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమైనాప్పటికీ అక్కడ సచివాలయం సెక్రటరీ గానీ సంబంధిత అధికారులు గానీ ఆ బహుళ అంతస్తు నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోకుండా వారి దగ్గర భారీగానే నగదు మార్పిడి జరిగినట్లు సమాచారం. అందువలనే ఇంత బహిరంగ ప్రదేశంలో ఈ కట్టడాలు నిర్మిస్తున్నట్లు ఒక చర్చ కావలిలో ప్రారంభమైంది. ఏది ఏమైనప్పటికీ కావలి మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ అయిన వీటిపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అలాగే ఎంత మొత్తంలో నగదు మార్పిడి జరిగిందనేది ఆ ప్రాంత సచివాలయ సెక్రెటరీ, ప్లానింగ్ అధికారులకు తెలిసినట్లు సమాచారం.





# 500 మందితో ఎమ్మెల్సీని కలిసిన సింగం శెట్టి అశోక్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర కార్యాలయంలో వైఎస్‌ఆర్సిపి బూత్ కమిటీ నగర అధ్యక్షుడుగా నియమితులైన ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు సింగంశెట్టి అశోక్ మద్దతుగా 500 మంది ప్రభాస్ అభిమాన యువత తరలివచ్చి వైఎస్‌ఆర్సిపి సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయలని సూచిం చారు. క్రమశిక్షణకు మారుపేరైన ప్రభాస్ అభిమానులు వందలాది మంది సింగంశెట్టి అశోక్‌కి మద్దతుగా తరలి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ ఒక సాధారణ హీరో స్థాయి నుంచి ఈ రోజు పాన్ ఇండియా స్టార్ స్తాయికి ఎదిగి ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులు సొంతం చేసుకున్న హీరోగా కీర్తి గడించారని కొనియాడారు. సింగంశెట్టి అశోక్‌కి మద్దతుగా ప్రభాస్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో సింగంశెట్టి అశోక్ రాజకీయ ఎదుగుదలకు మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధారణ హీరో స్థాయి నుంచి పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్థానం ఆదర్శవంతమని వైఎస్‌ఆర్సిపి నగర బూత్ కమిటీ అధ్యక్షులు సింగంశెట్టి అశోక్ అన్నారు. ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులుగా ఉండడం తనకెంతో గర్వకారణం అని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర విభాగంలో అత్యంత కీలక పదవి నాకు దక్కింది అంటే దానికి కారణం పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని తెలిపారు. భవిష్యత్తులో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు నగర నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుని మంత్రిని చేసుకుంటామని తెలిపారు. ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పాలన అందించిన వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీ కొణిదల సుధీర్, వైఎస్‌ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి మేధావులు ఫోరం నగర అధ్యక్షులు సుమధర్, నాయకులు, కార్యకర్తలు, ప్రభాస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశ్రామిక మౌలికవసతుల సంస్థ డైరెక్టర్‌గా మాధవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పారిశ్రామిక మౌలికవసతుల కార్పోరేషన్ (ఏపిఐఐసి) డైరెక్టర్‌గా ఆత్మకూరు మండలం నారంపేట సర్పంచ్ కంచర్ల మాధవి నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు కోడలు, మాజీ సర్పంచ్‌లు డాక్టర్ సి. హెచ్. సుబ్బారావు-వెంకటసుబ్బమ్మ దంపతుల కుమార్తె, మాజీ సర్పంచ్, బ్యాంక్ ఉద్యోగి కంచర్ల రమణప్రసాద్ సతీమణి మాధవి నారంపేట సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో మాధవి ఏపిఐఐసి డైరెక్టర్ పదవిని పొందారు. ఆనం కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు కోడలు మాధవి ఈ పదవి పొందడంపట్ల పలువురు గ్రామస్థులు, నాయకుడు, కంచర్ల అభిమానులు హర్షంవ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## సమాజ నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** దేశాభివృద్ధిలోనే గాక సమాజ ప్రగతికి ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రముఖ న్యాయ వాది నెల్లూరు మున్సిపల్ కమిషనర్ కార్యాలయ స్టాండింగ్ కౌన్సిల్ వేలూరు రంగారావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తిరుపతి నాయుడు కల్యాణ మండపంలో ఏసీ సుబ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టినరోజు (15 సెప్టెంబర్) సందర్భంగా ముందస్తు ఇంజనీర్స్ దినోత్సవం ఘనంగా జరిగిన సందర్భంగా రంగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులుగా ఉన్న ఇంజనీర్స్‌ని సన్మానించారు. మాలేపాటి బాబు రావు రిటైర్డ్ సూపరిండెంట్ ఇంజనీర్, దాసరి అనంత రామారావు, విజయ రాఘవేంద్ర, రోడ్లు భవనాలు శాఖ హరిప్రసాద్ నిప్పో ఇంజనీర్ సుబ్బారెడ్డి, శంకరయ్య, దామోదర్ రెడ్డి, గిరిధర్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ లాంటి గొప్ప వ్యక్తులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాసం శేషగిరి మాట్లాడుతూ.. ఇంజనీర్లు వారి నైపుణ్యం తో చక్కటి డ్యామ్ లు నిర్మించటం తద్వారా బీడు భూములను కూడా సాగు భూములుగా మార్చుతున్నారని కొనియాడారు తిరుపతి నాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో కలిసి పనిచేసిన గొప్ప ఇంజనీర్స్ మన అసోసియేషన్‌లో ఉండటం తనకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్నేహ సురేష్, కోశాధికారి గాలి రఘురామ నాయుడు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసకుమార్, సేగు రమేష్, హైకోర్టు న్యాయవాది హరినాద్ రెడ్డి, పురుషోత్తం, నరసింహ రావు, బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యాయ వాదిని పలువురు అభినందించారు.

# పార్వతమ్మ లేవుట్లు భయాందోళనకు గురైన ప్రజలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక పార్వతమ్మ లేవుట్లు ఆదివారం మధ్యాహ్నం పెద్ద పెద్ద రావడంతో అక్కడ ప్రజానికం ఒక్కసారిగా భయాందోళన ఉలిక్కిపడ్డారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చి ఆ శబ్దాలపై ఆరా తీయడం జరిగింది. ఉన్నట్టుండి భయంకరమైన శబ్దం ఏమిటి అనేది అపార్ట్మెంట్లో కాకుండానే గృహంలో నివాసముంటున్న వారు కూడా రోడ్లో పైకి పరుగులు తీశారు విషం తెలుసుకున్న తర్వాత ప్రజలు వక్కింతగా అగ్రహానికి గురయ్యారు. విషయంలోకి వెళితే.. తాళ్లపాలెం చెరువు వద్ద ఓఎన్జిసి ఆయిల్ పరీక్షల పేరుతో మూడు కిలోమీటర్ల లోతులో స్కానింగ్ చేయగలిగి 100 అడుగుల బ్లాస్ట్ సామర్థ్యంతో కలిగిన భారీ పరికరాలను తీసుకొని వచ్చి బోర్లను వేసే కార్యక్రమాన్ని అధికారులు చేశారు. అయితే ఈ శబ్దాలు ఒక్కసారిగా ఇంట్లో ఏదో సిలిండర్ పేలిన శబ్దం లాగా మరి బాంబులు బ్లాస్ట్ అయిన శబ్దంలాగా వినిపించడంతో కావలి పట్టణ ప్రజలు చుట్టుపక్కలవా నివాసం ఉంటున్న ప్రజలు గందరగోళానికి గురయ్యారు. విషయం కావలి పట్టణం మొత్తం ఈవార్త వ్యాపించింది. చివరకు పోలీస్ స్టేషన్ కూడా చేరడం పోలీస్ యంత్రాంగులు గుబులు పుట్టించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఓఎన్జిసి నిర్వాహకులు చేస్తున్న టెస్టింగ్‌ను అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇలాంటి చర్యలు తీసుకునేటప్పుడు అధికారులు ముందస్తు సమాచారం ద్వారా కానీ పత్రికా పరంగా గాని ప్రజలకు తెలియజేసి ఉంటే ఈ భయాందోళన ఉండేది కాదని పలువురు తమ వాదనను వినిపించారు. ఆరు నెలల నుండి ఈ కార్యక్రమం చేపడుతున్నప్పటికీ అధికారులు పోలీసు యంత్రాంగం కనీసం కావలి పట్టణంలో కనీస సమాచారం ఇవ్వలేనందువలన ప్రజల్లో ఇటువంటి ఆందోళన భయాలు వ్యక్తం ఎత్తం అయినాయి. కనీసం తెలిసిన పోలీసు యంత్రాంగం అయిన ఈ సమాచారాన్ని ముందస్తు ప్రజలకు తెలియజేసి ఉంటే ఇటువంటి భయాందోళన గురి అయ్యే వారు కాదని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

## ముందస్తు సమాచారం అందించడంలో విఫలం



# 2, 12వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డిపాళెంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం నందు 2వ డివిజన్, 12వ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గత 3 నెలలుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ 26వ డివిజన్ల, నెల్లూరు రూరల్ మండలం నాయకులతో, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఈరోజుతో పూర్తి కావడం జరిగింది. అలాగే అతి త్వరలోనే 26 డివిజన్లు, నెల్లూరు రూరల్ మండలం గ్రామాలలో ప్రతి ఒక కార్యకర్తను, నాయకులను కలుసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేశారు. మన నియోజకవర్గంప్రతి కార్యకర్త మన కోసం మన పార్టీ కోసం పార్టీ బలోపేతానికి కచ్చితంగా కృషి చేయాలనిలో ప్రతి ఒక్క నాయకుడు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి కమిటీ సభ్యులు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, 26వ డివిజన్ల ఇన్‌చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ, నెల్లూరు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌తో కార్మికుల హక్కులకు నష్టం : సిఐటియు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ వల్ల కార్మికులకు నష్టం కలుగుతుందని కార్మికులు తిరుగుబాటు చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాదు అన్నారు. ఆదివారం శ్రామిక భవనంలో ఐదవ సిఐటియు మండల మహాసభ జరిగింది. సిఐటియు నాయకులు కే.నాగరాజు సభకు అధ్యక్షత వహించారు. మహాసభకు జిల్లా అధ్యక్షులు విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టులో కార్మికుల హక్కులపై పోరాటం చేస్తే తప్ప న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. అదాని సంస్థల పైన కార్మికులు ఉద్యమం చేస్తే నిఘా విభాగం అధికారులు ఫోన్ చేసి సమాచారం తెలుసుకుంటున్నారని ఇది ఎక్కడ న్యాయం అంటూ జిల్లా అధ్యక్షులు ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను ప్రారంభించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. మహాసభ అనంతరం సిఐటియు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గోడ భాస్కర్, షేక్ మస్తాన్ షాలు కన్వీనర్, కో కన్వీనర్లుగా నియామకం కావడం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు నక్క రాదయ్య, రైతు సంఘం, ప్రజానాట్యమండలి, మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న కళారూపాలు

## ఆదరణ తగ్గిన గంగిరెద్దులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో క్రమాణా ప్రాచీన కళారూపాలు కనుమరుగవుతున్నాయి. జానపదకళలు, ప్రాచీన సాంప్రదాయ కళలు, ఆటలు, క్రీడలు అంతరించిపోతుండగా రంగస్థల నాటకాలను ఆదరణ గణనీయంగా తగ్గింది. బుర్రకథలు, హరికథలు, ఒగ్గు కథలు, జానపదగేయాలాపనలు, జానపద నృత్యాలు కానరావడం లేదు. రంగస్థల నాటకాలకు ఆదరణ బాగా తగ్గిపోయింది. ఎంతోకొంత భక్తిచింతామణి రంగస్థల నాటకానికి ఆదరణ ఉండగా గత ప్రభుత్వం చింతామణి నాటకప్రదర్శనను రద్దుచేసింది. దాంతో పలువురు కళాకారులు ఉపాధికోల్పోయారు. తోలుబొమ్మలాటలు, వీధినాటకాలు, చెక్కభజనలు, యక్షగానాలు, అంతరించి పోయాయి. పండరిభజనలు, కోలాటాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి. గతంలోలాగా కబడ్డీ, ఖోఖో, చెడుగుడు, బొంగరాలు, చెమ్మచెక్క, కుందుడుగుమ్మ, పరుగుపందాలు, గోలీలాటలు, బిళ్ళంగోడు, పులిజూదం, కోతికొమ్మచ్చి, చదరంగం, కూతాట, తదితర ఆటలు కానరావడం లేదు. ఇదిలా ఉండగా గంగిరెద్దులాటలు, గొబ్బెమ్మలు, కాటికపాపన్నలు, హరిదాసులు కూడా కానరావడం లేదు. వేములస్వామిగుర్రాలు కానరావడం లేదు. సంక్రాంతి సందర్భంగా హరిదాసులు, గంగిరెద్దులు, పగటివేషగాళ్ళు కానరావడం లేదు. ఆదివారం ఆత్మకూరుకు ఒక గంగిరెద్దుతో ఆ ఎద్దును ఆడించేవ్యక్తి రాగా ఆయనను పలకరిస్తే తమకు ఆదరణ బాగా తగ్గిందని, గతంలో తమ కుటుంబాలు గంగిరెద్దులాటల ద్వారా జీవనం సాగించేవారని, నేడు నిరాశాజనకంగా మారిందని, గంగిరెద్దుల కులస్థులమైన తాము ఇంకా కొందరం తమ వృత్తిగా కొనసాగిస్తున్నామని, తమ బిడ్డలు చదువువైపు మళ్ళించామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంకు చెందిన కొమ్మా వెంకటేశ్వర్లు గంగిరెద్దును అలంకరించుకొని ఇంటింటికొచ్చి ఎద్దును ఆడిస్తూ సంభావనలు అడుగుతుండగా జనాలు పెద్దగా స్పందించడం, తిలకించడం, సంభావనలు ఇవ్వడం కానరా లేదు. గతంలో గంగిరెద్దులతో గ్రామాల్లో కూడళ్ళలో రెండు ఎద్దులు రాముడు, సీత అంటూ వివాహం జరిపినట్లుగా ఆటలాడిస్తుంటే జనాలు గుమికూడి తిలకించేవారు. నేడు ఆ ఎద్దులతో ఇంటికి తిరిగి యాచన చేసే పరిస్థితి ఏర్పడింది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మార్కాపురంలో తమ కులస్థులం 300కుటుంబాలవారం



ఉన్నామని, తమ తరంవారం మాత్రం నెల్లూరు, ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తూ అరాకొరగా గంగిరెద్దులతో సంభావనలు స్వీక రించి వెళుతున్నామని, ఆశించినమేరకు ఫలితం ఉండడం లేదని ఆయన వివరించాడు. ప్రభుత్వ పరంగా ఉత్సవాల్లో తమ గంగిరెద్దుల ప్రదర్శ నలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తే తమకు తగినవిధంగా జీవనోపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఏడాదిలో 75శాతం రోజులు స్వగ్రామం వదిలి వివిద ప్రాం తాల్లో గంగిరెద్దులతో ఆటలాడిస్తుండే వారమని, నేడు ఆపరిస్థితి లేదని, వృత్తిని వదులుకోలేక కొంతమేరకు కొనసాగిస్తున్నామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# అవినీతి అంటని వృత్తి 'ఉపాధ్యాయ వృత్తి'

### పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు గ్రహీత గుండ్రా మనోజ్ కుమార్




**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందిస్తున్న దుత్తలూరు వాసి గుండ్రా మనోజ్ కుమార్‌కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు వరించింది. గురుపూజోత్సవం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని( సెప్టెంబర్ 5) పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తెలుగు సినీ హాస్యనటుడు భద్రం విశిష్ట అతిధిగా ఆదివారం గుంటూరులోని కెన్నడి నెక్స్ట్ జనరేషన్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు కార్యక్రమం జరిగింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు వేల సంఖ్యలో ఈ అవార్డుకు నామినేషన్లు చేసుకోగా 1000మంది మాత్రమే ఎన్నికయ్యారు. ఇందులో గుండ్రా. మనోజ్ కుమార్ కూడా ఉండడం విశేషం. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. విధేయత అనే ఆయుధంతో, విశ్వసనీయతో కూడిన విలువలతో, వినయమనే కిరీటాన్ని శిరస్సున ఉంచి విశ్వ విజేతగా మనల్ని కూర్చోబెట్టేది విద్య మాత్రమేనని, దీనిని అక్షరాల విశ్వసించేది ఉపాధ్యాయుడు మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు విద్యావేత్తలు శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల మనోజ్ కుమార్‌ను తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు అభినందిస్తూ కొనియాడారు.

## పెన్నానది దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సంగం, మేజర్‌న్యూస్ :** నిండుకుండలా సోమశిల జాలాశయం, నీటిమట్టం 74.800 టిఎంసీ నిల్వ ఉంది. జలాశయం పూర్తి నీటి సామర్ధ్యం 77.988 టిఎంసీలు, ప్రస్తుతం నీటి మట్టం 74.800 టిఎంసీలు. జలాశయానికి ఇన్ ఫ్లో 32 వేల 971 క్యూ సెక్కులు, ఔట్ ఫ్లో 20వేల క్యూసెక్కులు. జలాశయం నుంచి నీటిని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విడుదల చేశారు. పెన్నానది దిగువ ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. సంగం, నెల్లూరు బ్యారేజిల వద్ద పోలీస్, ఇరిగేషన్ పహారా కాశారు. నదిలోకి ఎవ్వరూ వెళ్లోద్దనిరెవిన్యూ అధికారులు. నిషేదాజ్ఞలు చేశారు.

## గ్యాస్ ఏజెన్సీ దోపిడీలను నియంత్రించాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలోని గ్యాస్ ఏజెన్సీల చేతివాటం 860 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఆటో ట్రాన్స్‌ఫోర్ట్ అని 30 నుంచి 100రూపాయిలు అధికముగా డిమాండ్ చేస్తున ఏజెన్సీలు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు.గ్యాస్ గోడౌన్ నుంచి 5 కిలో మీటర్ల వరకు ఎటువంటి అదనపు ధరలు వసూళ్లు చేయకూడదు అధికారులు చెబుతున్న పెడచెవిన పెట్టి 860 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 930/960 పండుగల వేల 1000 వరకు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో గ్యాస్ ఏజెన్సీలు ఏక చక్రాధిపత్యం ఉండటంతో అడిగినంత ఇవ్వాల్సిందే ఇదేమిటని గ్యాస్ ఏజెన్సీ వారిని అడిగితే ఇష్టముంటే తీసుకో లేకపోతే లేదు అని దౌర్జన్యానికి పాల్పడుతున్నారు ఏజెన్సీ వారు గతిలేక ప్రజలు గ్యాస్ ఏజెన్సీ వారు ఎంత చెబితే అంత ముడుపులు అందజేసి గ్యాస్‌ను తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత సిలిండర్‌పై అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యజమానికి సూర్య దినపత్రిక విలేఖరి ఫోన్ చేసి వివరణ అడగగా కస్టమర్లు వారి ఇష్ట పూర్వకంగానే అధిక మొత్తంలో చెల్లించి గ్యాస్‌ను కొనుగోలు చేస్తున్నారని బొకాయించారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం అందించి చర్యలు తీసుకోవాలని నిలువదోపిడీని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# శ్రీపాద హైస్కూల్‌లో ఉచిత హోమియో వైద్య శిబిరం






**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం నందు శ్రీపాద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో స్కూలు కరస్పాండెంట్ రామ సుబ్రహ్మణ్యం, ట్రినిటి హోమియో కేర్ వైద్యులు డాక్టర్ టి.నాగ్ అక్షయ్ ఆదిత్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు శ్రీపాద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే ఈ వైద్య శిబిరంలో దాదాపు 500 మంది రోగులకు బిపి షుగర్ పరిక్షలు చేసి వారి ఆరోగ్యసమస్యలు కనుక్కోని వారిని పరీక్షించి ఉచితముగా హోమియో మందులను పంపిణీ చేయడం జరిగింది. అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు బిపి షుగర్ రోగులు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిబిరంలో ఏక్కువుగా గ్యాస్ ట్రబుల్, ఆస్మా, దగ్గు, కీళ్లనోప్పులు, బిపి షుగర్, చర్మరోగాలు కలిగిన రోగులకు పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇంకా పిల్లలు, పెద్దలు అందరు మొబైలుకు అడిక్ట్ అవుతు ఇంట్లో కుటుంబసభ్యులు కనీసం పది నిముషాలు కూడ మాట్లాడుకునే పరిస్థితి లేదు దీని వల్లన ప్రేమానురాగాలకు దూరం అవ్వడమే కాకుండా చాలరకాల రోగాలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. కనుక దీనిపట్ల అందరు జాగ్రత్త వహించకపోతె మొబైలు అడిక్షన్ సింద్రోము బారిన పడాల్సివస్తాదన్నారు. కడుపునిండా ఆహారం, కంటినిండా నిద్ర, శారీరక శ్రమ ఈ మూడు అలవాట్లు ఉన్నవారికి ఏ రోగాలు రావు అని అందరిని చైతన్య పరిచారు.

# ప్రకృతివ్యవసాయం బహుళప్రయోజనకరం.. విస్తరిస్తున్న ప్రకృతిసాగు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతివ్యవసాయం రైతులకు బహుళ ప్రయోజనకరమని ప్రకృతివ్యవసాయ విభాగం అధికారులు పదేపదే అవగాహన కల్పిస్తుండగా నాలుగేళ్ళుగా పరిశీలిస్తుంటే ఆత్మకూరు ప్రాంతంలో ఈ సాగు బాగా విస్తరిస్తోంది. స్వల్పవ్యయం, అధికదిగుబడులు, రసయనిక ఎరువులు, పురుగుల మందులు లేకుండా ప్రకృతిసిద్ధమైన వాటితో పంటలు, కూరగాయలు, ఆకుకూరలు సాగుచేయడంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తుండడంతో క్రమీణా పలువురు రైతులు ప్రకృతి వ్యవసాయంపట్ల ఆకర్షితులవుతున్నారు. ఇటీవల ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించి రైతులకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ప్రకృతివ్యవసాయం వలన పంటలసాగుకు వ్యయం తగ్గుతుందని, నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లబిస్తాయని, గిట్టుబాటు ధర లభిస్తుందని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతివ్యవసాయం గురించి సిబ్బంది ముమ్మరంగా వివరిస్తూ రైతులను చైతన్యపరుస్తున్నారు. రైతులతో కలిసి క్షేత్ర పరిశీలనగావించి అవగాహన కల్పింయడంతోపాటు ప్రకృతివ్యవసాయంకు సంబంధించిన ఎరువుల ప్యాకెట్లను, విత్తనాలను కూడా రైతులకు పంపిణీ చేస్తున్నారు. పంటలసాగులో అధికపెట్టుబడులు పెట్టి రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించి ఆశించిన మేరకు వ్యవసాయంలో ఆర్జన లేని పరిస్థితిలో ప్రకృతివ్యవసాయం అత్యంత ప్రయోజనకరమని చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ప్రకృతివ్యవసాయ విధానాలు అవలంభిస్తే రైతులకు లాభసాటిగా ఉండడమేకాకుండా అత్యంత ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. జీవామృతాలను స్వతహాగా ఆయారుచేసుకొని పండ్లతోటల్లో పిచికారి చేస్తే చీడపీడలు నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు. జీవామృతం తయారుచేసుకొని ఎకరాకు 400కేజీలు వినియోగిస్తే ఏడాదిపాటు పచ్చనిపంటలతో కప్పిఉంచుతుందని, భూమిలో కార్బన్ శాతం పెరిగి కలుపు నిర్మూలన జరుగుతుందని చెబుతున్నారు. వేపగింజలద్రావణాన్ని పిచికారీ చేస్తే తుగుళ్ళను వ్యాపింపజేసే పురుగులు గ్రుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. ప్రతి పంటలో వినియోగించడం వలన రైతులకు ఆర్థికభారం తగ్గుతుంది. వేప, కానుగ, ఆముదం, నేరేడు, సీతా ఫలం వంటి ఐదురకాల ఆకులతో బ్రహ్మాస్త్రం తయారుచేసి పంటలకు విని యోగిస్తే పురుగుల నివారణ జరుగుతుంది. పంటలకు బలం చేకూర్చే జను ములు, సీలుగలు తదితర 25రకాల విత్తనాలను సమకూరుస్తున్నారు. వాటిని పచ్చిరొట్ట ఎరువులుగా వినియోగించుకోవాలి. కోడిగ్రుడ్డు, నిమ్మర సం కలిపిన మిశ్రమంతో సహా బెల్లంద్రావణం, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, జీవామృతం, మూత్రం కలిపిన మిశ్రమం, ఇంగువద్రావణం తదితరాలను తయారుచేసే విధానాలు, ఉపయోగాలను గురించి సంబంధిత సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతివ్యవసాయం గురించి ప్రోత్స హిస్తున్నారు. దాంతో ఆత్మకూరు ప్రాంతంలో ప్రకృతివ్యవసాయం విస్తరిస్తోంది.

# వెన్నవాడలో పల్లెపండుగ కార్యక్రమం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో ఆదివారం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ దగ్గర, బొగ్గేరువద్ద పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా షెడ్ సమీపంలో పశువులతొట్టెల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈతొట్ల నిర్మాణం జరిగితే పశువులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకుడు పసుపులేటి శ్రీరామ్, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఏలూరు కిరణ్‌కుమార్‌నాయుడు, కమిటీ అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసులు, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షుడు కాళే పవన్‌కుమార్, రామానాయుడుపల్లి సాగునీటిసంఘ ఉపాధ్యక్షుడు రాఘవులు, మండల కళాకారులకమిటీ సభ్యులు చల్లగుండ్ల పెంచలయ్య, వెన్నవాడ పిఏసిఎస్ డైరెక్టర్ దిశించర్ల మాధవ, టిడిపి నాయకులు మూరంరెడ్డి సుబ్బారెడ్డి, గొల్లప్రోలు హరికృష్ణ, ఉపాధిహామీ పథకం పీల్డ్‌అసిస్టెంట్ రేవూరు విజయనారశింహారెడ్డి, దాసరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువవుతున్న జనసేన

▶ **ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో 4 కార్యాలయాలు (జనసేన నియోజకవర్గ ప్రధాన కార్యాలయం, 3 మండల కార్యాలయాలు)**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ జనాదరణ పొందుతుంది. పార్టీ నేతలు ప్రజాసేవలో తమ వంతు పాత్ర పోషిస్తూ, ప్రజలకు దగ్గర అవుతున్నారు. మొట్టమొదటిగా సీతారామపురం మండలంలో పార్టీ కార్యాలయం నుంచి, ఉదయగిరిలో ప్రధాన కార్యాలయం, జలదంకి, కొండాపురం మండల పార్టీ కార్యాలయాలు ప్రారంభం అయ్యాయి. 2023 జులై నెలలో సీతారామపురం మండల కార్యాలయం, 2023 నవంబర్‌లో నియోజకవర్గ ప్రధాన కార్యాలయం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 2025 సెప్టెంబర్‌లో జలదంకిలో పార్టీ కార్యాలయం ప్రారంభం కాగా, ఇటీవల కొండాపురంలో మండల పార్టీ కార్యాలయం అంగరంగ వైభవంగా టిడ్కో అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. త్వరలోనే నియోజకవర్గంలోని మిగిలిన 4 మండలాలలో పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు ముమ్మర కృషి చేస్తున్నారు. మండల పార్టీ కేంద్రాలలో పార్టీ అధ్యక్షులు తోపాటు క్యాడర్ అంతా అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు సన్నద్ధం అవుతున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పార్టీ నేతలు ఉవ్విళ్లూరుతున్నారు. నియోకవర్గ నేతలు ఇప్పటికే మండల పార్టీ అధ్యక్షులు, నాయకులతో సాధ్యా సాధ్యాలు పై చర్చలు మొదలైనట్లు సమాచారం. కూటమి పార్టీల సహకారంతో స్థానిక సంస్థలు కైవసం కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ నియోజక వర్గంలో ప్రత్యేక పాత్ర పోషించనుంది.

**విద్యార్థినీలకు జ్వరాలతో..**

# యుద్ధప్రాతిపదికన శానిటేషన్ పనులు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు జ్వరాలు సోకడంతో ఆదివారం ఆర్డీవో భూమిరెడ్డి పావని పర్యవేక్షణలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇతర శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ స్కూలుకు చెందిన పలువురికి జ్వరాలు శోకాయని కలకలం రేగడంతో శనివారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జిల్లా కలెక్టర్, అన్నిశాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం, అధికారయంత్రాంగం ఆత్మకూరుకు తరలిరావడం, పలు చర్యలు చేపట్టడం తెల్సిందే. కాగా ఆదివారం పాఠశాల ఆవరణ, పరిసరాల్లో జంగిల్‌క్లియరెన్స్, కాలువలు శుభ్రం చేయడం, వాటర్‌ట్యాంకులను క్లీన్‌చేయడం, ముమ్మరంగా బ్లీచింగ్ చల్లడం, దోమలనివారణ మందును పిచికారీ చేయడం, కొన్ని వాటర్‌ట్యాంకులను మార్చి కొత్త ట్యాంకులను అమర్చడం తదితర చర్యలు చేపట్టారు. పట్టణంలోని వివిధ హాస్టళ్ళలో కూడా శానిటేషన్ చర్యలు చేపట్టి ట్యాంకులను కూడా మార్చివేశారు. జ్వరాలు కొందరికే శోకినా అధికంగా శోకాయన్న ప్రచారంతో అక్కడ వైద్యశిబిరం ఏర్పాటు చేయడంతోపాటు దాదాపు 20మందిని చికిత్సకై స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారిలో దాదాపు 13మందిని డిశార్జ్ చేశారు. ఇద్దరికిమాత్రమే వైరల్‌జ్వరాలుగా నిర్ధారించారు. ఇలాంటి సంఘటనలపట్ల అత్యంత జాగ్రత్తలు పాటించాలంటూ సమాచారం అందగానే మంత్రి ఆనం స్పందించి జిల్లా కలెక్టర్ హిమాన్స్‌శుక్లా, వైద్య, విద్య, ఆర్‌డబ్ల్యుఎస్, తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సత్వర చర్యలకు ఆదేశించారు. దాంతో జాయింట్‌కలెక్టర్ కార్తీక్, జిల్లా వివిద శాఖల అధికారులు ఆత్మకూరుకు తరలివచ్చారు. ఆదివారం ముమ్మరంగా యుద్ధప్రాతిపదికన శానిటేషన్ పనులు చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.



# పైపైనే మెరుగులు

## అధ్వానంగా పారిశుద్ధ్యం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అద్వానంగా మారింది. నగరపాలక సంస్థ పరిధిలో 54 డివిజన్లో ఉన్నాయి. వాటి పరిధిలో 166 వార్డు సచివాలయాలు వాటికి సంబంధించి శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సూపర్వైజర్‌లు ఉన్నారు. అయినప్పటికీ పారిశుద్ధ్యం పై పూర్తిస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ముఖ్యంగా ఆయా డివిజన్లో కొందరు శానిటరీ కార్యదర్శులు పర్యటించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నగరంలో ఇంటింటి చెత్త సేకరణ కూడా అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినొస్తున్నాయి. పారిశుద్ధ్యంపై సమీక్షలు జరుగుతున్నప్పటికీ కొంతమంది అధికారులలో మార్పు రాకపోవడం విశేషం. నగరంలో పారిశుధ్యంపై పూర్తిగా అధికారులు దృష్టి పెట్టడంతో మారుమూల ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్యనికి సంబంధించి అధికారులు తనిఖీలు చేపట్టకపోవడంతో చాలా చోట్ల దుర్భరంగా ఉంది. చిన్న చిన్న సైడ్ కాలువల్లో సైతం పూడిక తీయకపోవడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతుంది. కొన్నిచోట్ల పిచ్చి మొక్కలు నిండిపోయి ఆ ప్రాంతం అంతా అద్వానంగా మారింది. కొందరు అంగళ్ళ వద్దే మురికి నీరు వ్యర్థాలు పారవేస్తున్న వారిపై చర్యలు లేకపోవడం విశేషం. నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించకపోవడంతో పూర్తిస్థాయిలో ఒకే అధికారి పర్యవేక్షణ చేయలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. నగర పాలక సంస్థలో శానిటేషన్ పూర్తిస్థాయిలో మెరుగుపడాలంటే ఈ విభాగంలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేస్తే ఆయా డివిజన్లో వారు పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తే శానిటేషన్ మెరుగుపడే అవకాశం ఉంది. ప్రతి ఒక్క అధికారికి వాహనాలు ఉన్నప్పటికీ ఉదయం పూట శానిటేషన్‌పై పర్యవేక్షణ చేసే అధికారులు కొందరే ఉండడం దీంతో ఆశించిన స్థాయిలో శానిటేషన్ మెరుగుపడం లేదు. చాలాచోట్ల వీధుల్లో చెత్త కుప్పలు నిండిపోయి దర్శనమిస్తున్నాయి. వాటితోపాటు ప్లాస్టిక్ కవర్స్ నియంత్రించడంలో శానిటరీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. నగరంలో ఎక్కడ చూసినా ఏ చిన్న దుకాణంలో చూసిన ప్లాస్టిక్ కవర్స్ కనిపించడం విశేషం. పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారుల వద్దప్లాస్టిక్ కవర్స్ కనిపిస్తున్నాయి.

నగరంలో పారిశుద్ధ్యం పూర్తి స్థాయిలో మెరుగుపడాలంటే శానిటేషన్ పై ప్రత్యేక అధికారులను నియమించి మెరుగు పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# పాఠశాలలను, హాస్టళ్ళను అధికారులు పరిశీలించాలి : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు జ్వరాలు సోకిన నేపద్యంలో అన్నిశాఖల అధికారులు పాఠశాలలను, హాస్టళ్ళను, ప్రధానంగా గురుకుల పాఠశాలలను పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఆత్మకూరులో గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినిలకు జ్వరాలు సోకడం, సమాచారం అందగానే మంత్రి ఆనం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం, అన్నిశాఖల అధికారులు ఆత్మకూరుకు తరలివచ్చి చర్యలు చేపట్టడం తెల్సిందే. ఈవిషయమై ఆదివారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా రామనారాయణరెడ్డి జ్వరాలు సోకిన విద్యార్థినిల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసంఘటనను అత్యవసరపరిస్థితిగా భావించి తగు చర్యలు చేపట్టాలని, అన్ని పాఠశాలలు, హాస్టళ్ళను పరిశీలించాలని, అవసరమైన మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ల్యాబ్‌రిపోర్టులతో ఆత్మకూరులో ఫ్లోరైడ్ కంటెంట్ అధికంగా ఉన్నట్లు నివేదిక వచ్చిందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, గురుకుల పాఠశాలల్లో వసతులు సమకూర్చడం బాధ్యతగా భావించాల్సి ఉందన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థికసంఘ నిధులు విడుదలయ్యాయని, ఆనిధులను సక్రమంగా వినియోగించాలని మంత్రి సూచించారు. ఎంపిడివోలు, డిఎల్‌డివోలు ఈ నిధులను వినియోగించి సమస్యలు పరిష్కరించాలన్నారు. డయేరియా, మలేరియా తదితర జ్వరాలు సోకకుండా తక్షణ, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శానిటేషన్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం ఆదేవించారు. వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమ,మంగళవారాల్లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపద్యంలో ఆనాటికి సక్రమంగా ఫలితాలుండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వైద్య అవసరాలకోసం కార్పోరేట్ హాస్పిటల్స్ సేవలు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో సోమశిల ఎస్‌యి వెంకటరమణారెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శక్తిపీఠం శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కాబోయే కోవూరు ఏఎంసీ చైర్మన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం దేవస్థానం పరిసరాలను పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వంశీకృష్ణారెడ్డికి ఘనస్వాగతం పలికారు. తరువాత ఆయన కూటమి నాయకులతో కాసేపు చిట్‌చాట్ చేస్తూ, ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుండాల కృష్ణారెడ్డి, గంగపట్నం పంచాయతీ వైస్ చైర్మన్ కొండూరు వెంకటరమణారెడ్డి, టిడిపి ఇందుకూరుపేట మండలం ప్రధాన కార్యదర్శి బొద్దుకూరు సుధీర్, ఇందుకూరుపేట మండల బీసీ సెల్ నాయకులు మారుబోయిన జనార్ధన్ గౌడ్, నెల్లూరు జిల్లా హాచరీస్ అసోసియేషన్ ట్రెజరర్ దుగ్గా శంకర్ రెడ్డి, బండ్ల మల్లికార్జున గౌడ్, ఉదయ్ కుమార్ గౌడ్, జనసేన నాయకులు మాధవ్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తాతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గంగపట్నం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు.


సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్‌ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# లింగంపల్లి యువకునికి డాక్టరేట్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పంచాయతీ లింగంపల్లి గ్రామానికి చెందిన గార్ల వెంకటేశ్వర్లు భారతదేశపు ప్రథమ ఫార్మసీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఢిల్లీలో ఉన్న భారతదేశపు ప్రథమ ఫార్మసి యూనివర్సిటీ అయిన ఢిల్లీలోని ఫార్మా స్యూటికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీలో గార్ల వెంకటేశ్వర్లు ఫైటో కెమికల్ ఇన్వెస్టిగేషన్ అండ్ యాంటీ క్యాన్సర్ పొటెన్షియల్ ఆఫ్ ది సెలెక్టెడ్ మెడిసినల్ ప్లాట్స్ ఆఫ్ శేషాచలం హిల్స్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేసి డాక్టర్ రమేష్ సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవిచంద్రన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. దీంతో ఆదివారం గ్రామస్తులు వెంకటేశ్వర్లును కలిసి అభినందించారు.

# చంద్రహాసినికి ఆశీర్వాదం : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గణపం రామకృష్ణారెడ్డి మాధవి దంపతుల కుమార్తె గణపం చంద్ర హాసినికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి నివాసానికి వెళ్లి చిన్నారికి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిరు కానుకను అందజేశారు ఇటీవల రామకృష్ణారెడ్డి నివాసంలో జరిగిన చంద్రహాసిని వేడుకకు హాజరు కాకపోవడంతో వారి స్వగృహానికి వెళ్లి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి గణపవరం సుదర్శన్‌రెడ్డి చేబ్రోలు వసంతరావు ఎమ్మెస్ నాయుడు కటకం ప్రసన్నకుమార్ ఎల్లాల రమణారెడ్డి సీతారెడ్డి వై నాగేశ్వరరావు ఏగినేని శ్రీనివాసులు కాకర్ల వెంకట్ మధురెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.